క్లుప్తంగా

విరాళం అందజేత



పర్వతగిరి: మండల కేంద్రంలో శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణా నికి మండలంలోని బూర్గుమడ్లకు చెందిన ముసిపట్ల శ్రీనివాస్‌గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బుధవారం రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరి సారయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి తీగల వీరస్వామిగౌడ్, ఉపసర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుమార్‌గౌడ్, ముసిపట్ల కుమారస్వామిగౌడ్, డైరెక్టర్లు ఏకాంబరంగౌడ్, దయాకర్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్,వెంకన్నగౌడ్, మహేష్‌గౌడ్, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వీడీఎస్ నూతన కమిటీ



అధ్యక్ష కార్యదర్శులు కుమార్, రవి

ఖానాపురం: మండలంలోని ధర్మారావుపేటలో విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూస కుమార్, ఉపాధ్యక్షులుగా పోతరాజు కర్ణాకర్, విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా తోట రవి, సహాయ కార్యదర్శిగా యాకస్వామి, మదన్, కోశాధికారిగా బోడ దేవేందర్, ముఖ్య సలహాదారులుగా శృతిపూర్ణచందర్, విజాకర్ రావు, వెంకన్న, లక్ష్మీనారాయణ, అశోక్, గౌరవ అధ్యక్షులుగా పూర్ణచందర్, సుధాకర్, వెంకటేశ్వర్‌రావుతో డైరెక్టర్లు ఎన్నికయ్యారు.

బీఆర్‌ఎస్ గ్రామ కన్వీనర్‌గా నరేందర్

చెన్నారావుపేట: బీఆర్‌ఎస్ చెన్నారావుపేట గ్రామ కన్వీనర్‌గా కుసుమ నరేందర్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డిలు బుధవారం తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ బూత్ కమిటీల ఎన్నిక

సంగెం: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకోనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 7–30 గంటలకు కుంటపల్లి, 8–30లకు సంగెం, 9–30లకు ఎల్గూర్‌స్టేషన్(ఎల్గూర్‌స్టేషన్, నర్సానగర్, బీకోజీనాయక్ తండా), 10–30లకు ఎల్గూర్‌రంగంపేట, 11–30లకు తిమ్మాపూర్, మధ్యాహ్నం 1–30 లకు షాపూర్, 2–30లకు లోహిత, (లోహిత, పెద్దతండా), 3–30లకు రామచంద్రాపురం గ్రామాల్లో బూత్ కమిటీల ఎన్నిక ఉంటుందని సమన్వయ కమిటీ సభ్యులు, ఇన్‌చార్జ్‌లు గ్రామాల షెడ్యూలు ప్రకారం సమావేశాలు జరిగేటట్లుగా ప్రణాళిక చేసుకోవాలని కోరారు.

వృద్ధులకు చద్దర్ల పంపిణీ



నెక్కొండ: మండలంలోని సూరిపల్లికి చెందిన పల్లపోతుల లక్ష్మీనర్సయ్య అందించిన చద్దర్లను చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్ వృద్ధులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దాత తన తల్లిదండ్రులు సీతమ్మ–మల్లయ్యతో పాటు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామానికి చెందిన నిరుపేదలైన 250 మంది వృద్ధులకు చద్దర్లు అందించారని ఎస్సై పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దానగుణం కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సింగారపు గీత పాల్గొన్నారు.

యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి



గీసుకొండ: హైదరాబాద్‌లో నవంబర్ 5న చేపట్టే హలో మాదిగ..చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సమిండ్ల చిన్నస్వామి కోరారు. బుధవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కమ్ముల ఏసేబు , దొడు రాజు, టీజేఏసీ మాజీ మండల అధ్యక్షుడు కర్ణకంటి రాంమూర్తి, భిక్షపతి, కోట బాబు, ప్రదీప్, నాగరాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

● మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దొంతి



నర్సంపేట : మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

నర్సంపేట: కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి నుంచి 11 కుటుంబాలు, రుద్రగూడెం నుంచి పలువురు, ఖానాపురం మండలం అయోధ్యనగర్ నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి దొంతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్‌లో ఎస్‌కె.షఫీక్, ఎండీ.సల్మాన్ ఆధ్వర్యంలో 150 మంది యువకులు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బైరి మురళి, ఎండీ.సర్వర్ ఆధ్వర్యంలో 150 మంది దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలకు చెందిన బీఆర్‌ఎస్, టీడీపీలకు చెందిన 20 కుటుంబాలు ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎ మ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో అచ్చయ్య, శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రాజు,చందర్, శ్రీనివాస్, సిరిపురపు నర్సయ్య, రాములు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెం శివారు మాధవనగర్ కాలనీకి చెందిన 50 కుటుంబాలు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో మాజీ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో బుధవారం చేరారు. మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, క్లస్టర్ బాధ్యులు, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్య పాల్గొన్నారు.

దుగ్గొండి: సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేటకు చెందిన కొనగండ్ల చిరంజీవి, శైలజ, శ్రీను, కోటి ఆధ్వర్యంలో పలువురు దొంతి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస రెడ్డి, రవీందర్‌రావు, బాబు, పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన సర్పంచ్

నెక్కొండ: మండలంలోని అమీన్‌పేట సర్పంచ్ గరికపాటి హన్మంతరావు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం రాత్రి దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి హన్మంతరావును పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీక్షకుంట, రెడ్లవాడ, పత్తిపాక, సాయిరెడ్డిపల్లి, గొట్లకొండ శివారు అజ్మీర మంగ్యా నాయక్ తండా జీపీ పరిధిలో పలువురు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



పర్వతగిరి : పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నాగరాజు

పర్వతగిరి : పర్వతగిరి మండలంలోని తురుకలసోమారం, జమలాపురం, నారాయణపురం, వడ్లకొండ, చింతనెక్కొండ, పర్వతగిరి, రావూరు గ్రామాలకు చెందిన 70 మంది బీఆర్‌ఎస్, బీజేపీ, టీడీపీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వంగాల రవీందర్, టీఆర్‌ఎస్ మండల ప్రచారకర్త చల్ల వెంకన్న, శ్రీనగర్ మాజీ సర్పంచ్ అప్పారావు, బీఆర్‌ఎస్ నాయకుడు జాటోతు కిషన్, మండల ఎస్టీ సెల్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, యాదవ సంఘం మాజీ మండల అధ్యక్షుడు మట్ట కుమారస్వామి, బీజేపీ మండల నాయకుడు బండి సతీష్, ఏఐసీటీయూ మండల అధ్యక్షుడు రావుల రాజుతో పాటు 70 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, జిల్లా నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భిక్షపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీలు మహేంద్ర, సరోజన, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఖానాపురం: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



రాయపర్తి: బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గోపాల్‌రావు

ఖానాపురం: మండలంలోని మంగళవారిపేటకు చెందిన గౌరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన పెండ్యాల అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అనిల్‌తో చదువుకున్న 10వ తరగతి బాల్య మిత్రులు బుధవారం అనిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.18,500 ఆర్థికసాయం అందించారు. గాండ్ల రాజేందర్, దేవరాజ్, ప్రశాంత్, విజయ్, నరేష్, హుస్సేన్, అఖిల్, అజయ్, రజనీకాంత్, శోభన్ తదితరులు ఉన్నారు.

సంగెం: మండలంలోని గాంధీనగర్‌కు చెందిన చెల్కలపల్లి ప్రసాద్ తండ్రి ఎల్లయ్య ఇటీవల మృతి చెందాడు. 2007–09 ఇంటర్మీడియట్ పరపతి సంఘం ప్రసాద్ స్నేహితులు బుధవారం సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. సంఘం అధ్యక్షుడు బాషిపాక రమేష్, కార్యదర్శి అడ్డగట్ల సుమన్, కోశాధికారి సదిరం రాజు, కార్యవర్గ సభ్యులు అందజేశారు.

రాయపర్తి: మండలంలోని సన్నూరుకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కోలా రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండలపార్టీ ప్రధానకార్యదర్శి పూస మధు, సర్పంచ్ నలమాస సారయ్య, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం



చెన్నారావుపేట: మండలంలోని పాపయ్యపేటలో బుధవారం బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని మండల ఇన్‌చార్జ్ రాయిడి రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికు నివలె పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి ఎద్దు మృతి

పర్వతగిరి: విద్యుత్ తీగలు తలిగి ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని ఏబీతండా శివారు చాంప్లతండాలో బుధవారం చోటు చేసుకుంది. తండాకు చెందిన అర్మావత్ రెడ్యాకు చెందిన ఎద్దు మేతకు వెళ్లింది. మేతకు వెళ్లిన ఎద్దు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ తీగలు కిందకు ఉండడం వల్ల వేలాడుతున్న తీగలకు ఎద్దు తగిలి మృతి చెందినట్లు రైతు తెలిపాడు. తక్షణమే విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



గీసుకొండ : కవాతు నిర్వహిస్తున్న ఏసీపీ, సీఐ



ఖానాపురం : కవాతు నిర్వహిస్తున్న సీఐ

గీసుకొండ: మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మొగిలిచర్ల, ధర్మారం, గీసుకొండ, మనుగొండ గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బుధవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మామునూరు ఏసీపీ సి.సతీష్‌బాబు కోరారు. గీసుకొండ సీఐ కె. రామకృష్ణ, ఎస్సైలు వెంకన్న, శ్వేత, బీఎస్‌ఎఫ్ ఎస్సై మదన్‌లాల్, రాం, పోలీసు సిబ్బంది, సెంట్రల్ ఫోర్స్‌తో కలిపి కవాతులో పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఖానాపురం: అసెంబ్లీ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని సీఐ పుల్యాల కిషన్ సూచించారు. మండలంలోని ఖానాపురం, అశోక్‌నగర్‌లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



రాయపర్తి: గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. బుధవారం మండలంలోని గుబ్బడిబోడుకిందితండాకు చెందిన గుగులోతు రమాదేవి, సుధాకర్ ఇళ్లపై దాడులు నిర్వహించగా రమాదేవి ఇంట్లో 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ పి.రమేష్, ఎస్సై లవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గొల్ల,కురుమల సమస్యలు మేనిఫెస్టోలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న పరికి మధుకర్

నర్సంపేట : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గొల్ల కురుమల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం జిల్లా గౌరవ అధ్యక్షుడు చల్ల మల్లయ్య అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేస్తామని ఏడేళ్లుగా మోసగించి మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీలయాని పిలుపునిచ్చారు. మా సమస్యలను మేనిఫెస్టోలో చేర్చకుంటే రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు ఓటమి తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న, పేరబోయిన నరేష్, తొగరు కుమార్, వేల్పుల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆర్‌ఎంను కలిసిన సొసైటీ చైర్మన్



ఆర్‌ఎంను కలిసిన చైర్మన్ సత్యనారాయణ

చెన్నారావుపేట: ఎస్‌బీఐ వరంగల్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్, క్రెడిట్ సెక్షన్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్‌లను స్థానిక సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం వారిని కలిసి పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం స్వల్పకాలిక రుణాల అకౌంట్ రూ.30 కోట్లకు సంబంధించినది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023–24 రెన్యువల్ చేసినందుకు, అలాగే సకాలంలో అర్హత కలిగిన సభ్యులకు రుణాలు మంజూరు చేసినందుకు ఆయన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



నర్సంపేట: దుర్గామాతను నిమజ్జనానికి తరలిస్తున్న ఆర్యవైశ్యులు



ఖానాపురం : పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు



నల్లబెల్లి: కోలాటం ఆడుతున్న మహిళలు

నర్సంపేట: నియోజకవర్గ వ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని ఆర్యవైశ్య మహిళలు కోలాటాలతో అమ్మవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించి నిమజ్జనం చేశారు.

ఖానాపురం: మండల వ్యాప్తంగా దేవీనవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. మండలంలోని అశోక్‌నగర్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావుతో పాటు పలువురు నాయకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోశ్రీనివాస్, యాకన్న, ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్, రాజు, శ్రావణ్, రాజు, మునీందర్, రమేష్, వీరస్వామి, పాల్గొన్నారు.

ఉత్సాహంగా శోభాయాత్ర

నల్లబెల్లి: మండల కేంద్రంలో వాగ్దేవి కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా కొనసాగింది. మహిళలు మంగళహారతులతో అమ్మవారి శోభాయాత్రకు స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నారులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. వాగ్దేవి కళా సంస్థ అధ్యక్షుడు ఉడుత భాస్కర్, గౌరవ అధ్యక్షుడు సామల వీరన్న, పైడిరాజు, ప్రభాకర్, నవీన్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లిలో దుర్గామాతకు బుధవారం భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, విగ్రహ దాత జినుగు వేమన్‌రెడ్డి, యువకులు ఎం.శివరామరాజు, బి.దేవేందర్, జి. సాయికిరణ్, బి.రాజు, వి.రాకేష్, జి.చరణ్, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో ‘పెద్ది’ విజయం తథ్యం



దుగ్గొండి : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్

దుగ్గొండి: అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలంతా తారతమ్య బేధాలు వీడి సమష్టి కృషితో పనిచేస్తే పెద్ది విజయం తథ్యమని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురంలో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అంతర్గత రోడ్లతో పాటు లింక్‌రోడ్లను తారురోడ్లుగా మార్చిన ఘనత పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సమావేశంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, వంగేటి అశోక్‌కుమార్, ఆడెపు రాజు, చింత యుగందర్, జీవన్‌కుమార్, పాల్గొన్నారు.

ప్రజల మనిషి పెద్ది..

నిరుపేద బిడ్డ, పేదల కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజల మనిషి అని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజుకుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో బుధవారం రాత్రి బీఆర్‌ఎస్ యూత్ మీట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, ఎంపీటీసీ విజయమోహన్‌రావు, సింగిల్ విండో చైర్మన్ ఊరటి రవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కందిపల్లి శంకర్, యూత్ అధ్యక్షుడు నైనబోయిన రాకేష్, పొగాకు బాలక్రిష్ణ పాల్గొన్నారు.

ఖానాపురం: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య అన్నారు. మండలంలోని బండమీదిమామిడి తండాలో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాలకు గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు సరిపడా నీరు అందిస్తున్న భగీరథుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘చల్లా’ గెలుపునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న వీరగోని రాజ్‌కుమార్

గీసుకొండ: పరకాల ఎమ్మెల్యేగా మరో మారు చల్లా ధర్మారెడ్డిని గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్,సూర్య, దస్రు, హరజ్య తండాలు, మచ్చాపూర్, అనంతారం గ్రామాల్లో బూత్ కమిటీల ఏర్పాటు సందర్భం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో వారు మాట్లాడారు. సమావేశంలో మండల కార్యదర్శి వేణుగోపాల్,యూత్ మండల అధ్యక్షులు సిరిసె శ్రీకాంత్, సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సిల్వర్‌జూబ్లీ వేడుకలు



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

గీసుకొండ: మండలంలోని మరియపురంలో 1997–98లో టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం బుధవారం జరిగింది. 25 ఏళ్ల నాటి తమ అనుబంధాలను వారు నెమరువేసుకుని ఆనాటి గురువులను సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బాలిరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అప్పటి హెచ్‌ఎం ఫ్రాన్సీనా, ప్రస్తుత హెచ్‌ఎం సిస్టర్ మేరి తదితరులు పాల్గొన్నారు.